


నూకలమ్మ విగ్రహ ప్రతిష్ట

తెనాలిఅర్బన్: ముత్తెంశెట్టిపాలెంలోని శ్రీ నూకలమ్మతల్లి దేవస్థానంలో సోమవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు.




సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: సాగర్ నీటి మట్టం సోమవారం 509.00 అడుగుల వద్ద ఉంది. కుడికాలువకు 5,882, ఎస్‌ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.

నిమ్మకాయల ధరలు

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.5000, గరిష్ట ధర రూ.6800, మోడల్ ధర రూ.5800 వరకు పలికింది.



న్యూస్‌రీల్

శోభా రథయాత్రను విజయవంతం చేయాలి



పట్నంబజారు: శ్రీరామనవమిని పురస్కరించుకుని చేపట్టనున్న శోభాయాత్రను జయప్రదం చేయాలని శ్రీరామ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కారంశెట్టి లోకేష్ కోరారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు. ఆరేళ్లుగా శోభా రథయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు అందజేసే విధంగా యాత్ర కొనసాగుతోందని తెలిపారు. యాత్రలో గుంటూరు జిల్లాకు సంబంధించి రామభక్తులు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బృందావన్ గార్డెన్స్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి ఉదయం 9.11 గంటలకు శోభా రథయాత్ర ప్రారంభమవుతోందని, ముఖ్య అతిథిగా ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ కృష్ణమోహన్, పలువురు ప్రజాప్రతినిధులు, పెద్దలు హాజరవుతున్నట్లు చెప్పారు. సమావేశంలో శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు బ్రహ్మారెడ్డి, తియ్య వేణుగోపాల్(హిందూ), అడపా ఫణీంద్ర, తూనుగుంట్ల రాజేష్, సాయి, మధు, రాజేష్, ప్రవీణ్, యశ్వంత్ పాల్గొన్నారు.

అదనపు జిల్లా జడ్జిగా ఎన్. సత్యశ్రీ

నరసరావుపేట టౌన్: 13వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా ఎన్. సత్యశ్రీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె నెల్లూరు అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన న్యాయమూర్తి ఓ. వెంకట నాగేశ్వరరావు రిటైర్ అయ్యారు. ఖాళీగా ఉన్న స్థానంలో సత్యశ్రీ నియమితులయ్యారు.

11న జాతీయ లోక్ అదాలత్

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 11న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్ కేసుల్ని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కక్షిదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

యార్డులో 1,32,603 బస్తాల మిర్చి



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 1,32,603 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,22,620 అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ. 17,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 19,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 84,395 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2.76 కోట్లు



ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా రూ.2.76 కోట్ల నగదును కానుకలు, మొక్కుబడులుగా సమర్పించారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడులను సోమవారం మహా మండపం ఆరో అంతస్తులో లెక్కించారు. 19 రోజులకు గాను హుండీల ద్వారా రూ.2,76,11,524 నగదు, 478 గ్రాముల బంగారం, 4.830 కిలోల వెండి లభ్యమైంది. కానుకలు, హుండీల లెక్కింపును ఆలయ ఈవో కేఎస్ రామారావు పర్యవేక్షించగా, ఆలయ, సేవా సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీల ద్వారా రూ.70,541 విరాళాలను దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి సమర్పించారు. హుండీలలో నగదుతో పాటు వివిధ దేశాలకు చెందిన కరెన్సీని భక్తులు కానుకలుగా సమర్పించారు. యూఎస్‌ఏకు చెందిన 1451 డాలర్లు, ఇంగ్లాండ్‌కు చెందిన 110 పౌండ్లు, కెనడాకు చెందిన 85 డాలర్లు, యూఏఈకి చెందిన 110 దిర్హమ్స్‌లతో పాటు ఇతర దేశాలకు చెందిన కరెన్సీ లభించింది.

స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా



కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

చెరుకుపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రజిత్ బాషా అన్నారు. గుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 231 పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మోడల్ పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులతో మాట్లాడారు. యువకులు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా రాజ్యాంగబద్ధంగా పొందిన ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.బ్రహ్మం, డీఎల్‌పీవో తాతా శివశంకరరావు, ఆర్‌ఐ మౌనిక, కార్యదర్శి ఈపూరి విజయ్‌బాబు, వీఆర్వో రమేష్, బీఎల్వోలు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించండి

రేపల్లె రూరల్: పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు నిష్పక్షపాతంగా తమ విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా అన్నారు. ఎన్నికల విధులపై పట్టణంలోని ప్రభుత్వ ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ పోలింగ్(ఏపీవో) అధికారులతో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల విధులలో పీవో, ఏపీవోలవే కీలక బాధ్యతలన్నారు. ఓటు వినియోగించుకునేందుకు కేంద్రాలకు వచ్చిన ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినిగించుకునేలా చూడాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డులను నిశితంగా పరిశీలించటంతోపాటు పోలింగ్ కేంద్రంలో దొంగ ఓట్లు అరికట్టడంలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలలోకి ఆయా పార్టీల నుంచి గుర్తింపు పొందిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలన్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెలా షారోన్ మాట్లాడుతూ పీవో, ఏపీవోలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చొప్పా రవీంద్ర పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో నిబద్ధతగా ఉండాలి

చీరాలటౌన్: ఎన్నికల్లో పోలింగ్ అధికారులు, అదనపు పీవోల పాత్ర ముఖ్యమైంది.. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు విధిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా సూచించారు. పట్టణంలోని మహిళా కళాశాలలో పీవో, ఏపీవోలకు ఎన్నికల ప్రక్రియపై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణకు నియోజకవర్గానికి పీవోలు, ఏపీవోలుగా నియమించిన 601 మంది పోలింగ్ ఆఫీసర్లకు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందించారు. పోలింగ్ రోజు చేయాల్సిన విధులు, భద్రత అంశాలు, మాక్ పోలింగ్, తదితర అంశాలపై తర్ఫీదు అందించారు. శిక్షణను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు అందించారు. ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీప్యాట్స్, కంట్రోల్ యూనిట్లను పనితీరును క్షుణ్ణంగా వివరించారు. ఈవీఎంలకు సీలు వేసే విధానం, పోలింగ్ అనంతరం వాటిని స్ట్రాంగ్ రూములను పంపించే విధానం, పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ చేసే అంశాలు, ఈసీ సూచనలు పాటించి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పీవోలు, ఏపీవోలు కీలకంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాన్నారు. చీరాల ఆర్వో, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి, ఏఈఆర్వోలు కె.నాసరయ్య, పి.కృష్ణకాంత్, కె.చక్రవర్తి, పీవోలు, ఏపీవోలు ఉన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌లకు ఈవీఎంలు



సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

వేటపాలెం: సార్వత్రిక ఎన్నికల సమరానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మే 13న జరగనున్న సాధారణ ఎన్నికలకు కావాల్సిన ఈవీఎంలు, వీవీప్యాట్‌లను కేంద్ర ఎన్నికల సంఘం చీరాల నియోజకవర్గానికి పంపించింది. వీటికి స్థానిక సెయింటాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేయగా ప్రత్యేక భద్రతా పోలీసులు 24 గంటలు పహారా కాస్తున్నారు. సోమవారం ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్‌లు పరిశీలించారు. అనంతరం చీరాల ఉమెన్స్ కాలేజీలో పీఓ, ఏపీఓలకు జరుగుతున్న ట్రెనింగ్ సెంటర్‌ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. కలెక్టర్ వెంట చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి, అదనపు ఎన్నికల అధికారులు కె.నాసరయ్య, పి.కృష్ణకాంత్, కె.చక్రవర్తి, డీఎస్పీ ప్రసాద్ ఉన్నారు.

చంద్రబాబుకు ఇక రాజకీయ సమాధే

- మంత్రి మేరుగు నాగార్జున
- ఎంపీ నందిగం సురేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం



బైక్ ర్యాలీలో ఎంపీ నందిగం సురేష్, మంత్రి మేరుగ నాగార్జున

మద్దిపాడు: రానున్న ఎన్నికలతో చంద్రబాబు రాజకీయ సమాధి అవుతారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. సోమవారం వారు మండలంలోని వెల్లంపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని చంద్రబాబు రాళ్లతో కొట్టాలని పిలుపునివ్వడం రాజకీయంగా అతని నీచత్వానికి పరాకాష్ట అన్నారు. చంద్రబాబు జీవిత చరిత్ర చూస్తే కుట్రలు, కుయుక్తులు, మోసం, వెన్నుపోటు వంటి పదాలు ఉంటాయని రాష్ట్ర రాజకీయాలకు పట్టిన గ్రహణం చంద్రబాబు అన్నారు. ఏదో ఒక విధంగా కుర్చీ ఎక్కాలన్న కుటిల బుద్ధితో పొత్తుల పేరుతో జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకున్నా వారిని కూడా వంచించి తనకు అనుకూలంగా రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు. కేవలం 58 నెలల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన సంక్షేమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఆయనకు పెరుగుతున్న గ్రాఫ్ చూసి ఓర్వలేని పరిస్థితుల్లో చంద్రబాబు ఆయనపై దాడికి ఉసిగొల్పారని అన్నారు. ముఖ్యమంత్రిపై రాయి విసిరిన కేసులో చంద్రబాబును ఏ–1 ముద్దాయిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ ప్రజల మధ్య తిరుగుతూ వారి బాగోగులు చూస్తున్న సీఎం జగన్‌కు హాని చేయడం చంద్రబాబు తన గొయ్యి తాను తవ్వుకున్నట్లే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు గోరీ కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం తీవ్ర గాయమైనా లెక్క చేయకుండా సీఎం మళ్లీ ప్రజల్లోకి వెళ్లారని చెప్పారు. ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఓటును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా వెల్లంపల్లి వైఎస్ఆర్ సీపీ యూత్ సభ్యులు భారీగా మోటర్‌బైక్ ర్యాలీ నిర్వహించి మంత్రి మేరుగు నాగార్జునకు, ఎంపీ నందిగం సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు విజయం చేకూరాలని ముస్లింలు దువా చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేగా మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్ తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, మోరబోయిన సంజీవరావు గుడ్డపాతల రవి, తేళ్ల పుల్లారావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, బెజవాడ రాము, పోతినేని శ్రీనివాసరావు, మేకల కృష్ణారెడ్డి లింగా రామకృష్ణారెడ్డి, బొమ్మల దేవదాసు, మేరుగ పద్మ, పైనం ప్రభాకర్, రాయపాటి రమేష్, దుడ్డు వినోద్, అన్వేష్, మాజీ ఎంపీపీ నారా విజయలక్ష్మి, శ్రీకాంత్, అశోక్ రెడ్డి, గ్రామ నాయకులు నలమలపు సుబ్బారెడ్డి, పిచ్చిరాజు, జయమ్మ, హరిబాబు, కృష్ణారెడ్డి, వెల్లంపల్లి వైఎస్ఆర్ సీపీ యూత్ సభ్యులు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు పూర్తి సహకారం

- చీరాల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్
- న్యాయవాదులతో ఆత్మీయ సమావేశం



చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

చీరాల రూరల్: న్యాయవాద వృత్తి మహోన్నతమైనది, ఎంతో గౌవర ప్రదమైనదని.. అటువంటి వారికి పూర్తి సహకారం అందిస్తానని చీరాల అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం చీరాల బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులతో వెంకటేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కరణం వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. న్యాయవాదులందరూ ఎంతో విజ్ఞులని వారు తమ జ్ఞానసముపార్జన ఉపయోగించి తమ కక్షిదారులకు న్యాయ సహాయం అందించడంలో ఎంతో కష్టపడుతుంటారని చెప్పారు. న్యాయవాదులతో కలసి ఈ విధమైన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం వారితో కలిసి మాట్లాడడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తన తండ్రి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు.

బార్ అసోసియేషన్ హాలు త్వరలో ప్రారంభిస్తాం

ఈ ఐదేళ్ల పాలనలో చీరాల ప్రజలు ప్రశాంతమైన జీవన విధానంలో ఎంతో సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. నిలిచిపోయిన బార్ అసోసియేషన్ హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు విడుదల చేయించారన్నారు. ఎన్నికల అనంతరం పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. హాలు నిర్మాణానికి నిధులు సమకూర్చిన ఎమ్మెల్యేకు, వెంకటేష్‌కు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలందరూ సంక్షేమ పథకాలు అందుకుంటూ సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. అటువంటి పరిపాలన మరలా రావాలంటే ముఖ్యమంత్రిగా జగనన్నను ఎమ్మెల్యేగా తనను ఆదరించాలని కోరారు. కరణం వెంకటేష్‌ను న్యాయవాదులు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు రాజు వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు బోయిన శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ కొటిక ఉదయ భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఆలూరి మణినాగ శయన, ట్రెజరర్ నాశన రామకోటేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరి రాజా సాల్మన్, లైబ్రరి సెక్రటరీ సిరిపురం కామేశ్వరరావు, న్యాయవాదులు బండారుపల్లి హేమంత్‌కుమార్, దార్ల జోషి విజయ్ కుమార్, టీజే.సాయిబాబు, ఎంవీ.చలపతిరావు, పుల్లెల హరిబాబు, బొనిగల జైసన్‌బాబు, చల్లా సురేష్, మంకెన అశోక్‌కుమార్, కొమ్మనబోయిన సుబ్రహ్మణం, మహిళా న్యాయవాదులు టి.శకుంతల, ఎస్‌డీ. కరుణకుమారి, ఎ.కొండమ్మ, జీకే ఈశ్వరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయం కోసం కంకణబద్ధులు కండి

వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి పక్కన అభ్యర్థి అశోక్‌బాబు, డాక్టర్ అమృతపాణి

భట్టిప్రోలు: ప్రతి ఒక్కరూ పార్టీ విజయం కోసం కంకణబద్ధులు కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి అన్నారు. వేమూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన భట్టిప్రోలు విచ్చేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు బండారు శ్రీనివాసరావు స్వగృహంలో నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల ముఖ్య నేతలు, నాయకులతో భేటీ అయ్యారు. వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడటమే కాక ప్రజాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న అశోక్ బాబును గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరం సురేంద్ర, మండల పరిశీలకులు కొండా శివప్రసాద్‌రెడ్డి, వీరభద్రుని శ్రీనివాసరెడ్డి, అశోక్‌బాబు సతీమణి లక్ష్మి, కుమారులు గౌతమ్, శ్రీ తేజస్, అమృతలూరు, చుండూరు ఎంపీపీలు జాలాది రూబెన్, రాపర్ల నరేంద్ర, యలమాటి మోహన్, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, మండల కన్వీనర్లు ఉయ్యూరి అప్పిరెడ్డి, మోర్ల శ్రీనివాసరావు, యలవర్తి సురేష్, వైఎస్సార్ వివిధ విభాగాల నాయకులు కే–ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, కుందేటి రమేష్, బొల్లిముంత ఏడుకొండలు సయ్యద్ సిరాజుద్దీన్, రెబ్బామున్ని, దారా చెన్నయ్య, గోవర్ధనగిరి పెదబుజ్జి, మాతంగి రత్నకుమార్, బట్టు మోషే, జడా రవీంద్ర, తిరువీధుల బాలాజి, మల్లోలు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా కూచిపూడి నృత్యాలు

విజయవాడ కల్చరల్: శ్రీరామనవమి సందర్భంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థా కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలోని వేదికపై సోమవారం కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. నాట్యాచార్యుడు అజయ్‌కుమార్ శిష్యబృందం శ్రీ రాఘవం నృత్య కార్యక్రమాలు శ్రీ రామచంద్రుని వైభవాన్ని చాటాయి. శ్రీరాఘవంతో ప్రారంభించి బాలకనకమయ, రామనామము, రామాయణ శబ్దం, రామచంద్రుడితడు రఘు వీరుడు, గరడగమన రారా, రాముడు రాఘవుడు, ఇదిగో భద్రాద్రి అంశాలను ప్రదర్శించారు. నట్టువాగం శ్రీనివాస్, గాత్రం సుధా శ్రీనివాస్, మృదంగం పై శ్రీధరా చార్య, వయోలిన్‌పై చావలి శ్రీనివాస్, వేణువుపై కుమార్ బాబు సహకరించారు. సిద్ధార్థ కళాశాల విద్యార్థిని కృష్ణ సేన ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. కళాశాల విద్యార్థినులు శ్రీరామునిపై భక్తి గీతాలు ఆలపించారు. కళాపీఠం బాధ్యులు ఎన్. లలిత్ ప్రసాద్, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి బీవీఎస్ ప్రకాష్ కళాకారులను సత్కరించారు.

ఓటమి భయంతోనే సీఎం జగన్‌పై దాడి

ఎన్నికల ప్రచారంలో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



ప్రచార రథంపై నుంచి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

అద్దంకి: ఓటమి భయంతోనే టీడీపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయించిందని వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం రాత్రి మండలంలోని వెంపరాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దానిలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పరంగా ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా ప్రజలకు ఎలా మేలు జరిగిందో వివరించారు. చిన్నలు, పెద్దలతో మమేకమై వారితో మాట్లాడారు. గ్రామస్తులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఓటర్లతో హనిమిరెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా వైఎస్సార్ సీపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేశంలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. మళ్లీ అటువంటి పాలన తెచ్చుకోవడం కోసం మనమంతా మరోసారి వైఎస్సార్ సీపీకి ఓటు వేసి, అక్కడ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా నందిగం సురేశ్‌ను, ఇక్కడ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మాయ మాటలు చెప్పి మోసం చేసే నాయకులను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, అవిశెన ప్రభాకర్‌రెడ్డి, సాంబిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్ రెడ్డి, వెంపరాల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్టమైన నాయకులనే ఎన్నుకోవాలి

- బాపట్ల జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిచ్చిరెడ్డి
- భట్టిప్రోలులో ఓటు హక్కుపై అవగాహన, మానవహారం



మాట్లాడుతున్న బాపట్ల జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిచ్చిరెడ్డి

భట్టిప్రోలు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమకు ఇష్టమైన నాయకులను ఎన్నుకోవాలని బాపట్ల జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా ఓటు హక్కు అవగాహన నోడల్ ఆఫీసర్ వై.పిచ్చిరెడ్డి అన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం ఓటు హక్కు వినియోగాపై స్వయం సహాయక సంఘాల మహిళలు, సెర్ప్ సిబ్బంది, యానిమేటర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా మహిళలు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మండలానికి ఒక మోడల్ పోలింగ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా పెదపులివర్రు జెడ్పీ హైస్కూల్‌లో దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ పి.వెంకట్రావు, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, కార్యదర్శి శ్రీదేవి, సీసీలు రజని, హనోక్, సాంబయ్య, అకౌంటెంట్ శిరీష, స్వీప్ టీమ్ గోపిరెడ్డి, స్వాతి పాల్గొన్నారు.

జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి రామకృష్ణ



అగ్ని ప్రమాదాలపై ప్రజలకు వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

చీరాల అర్బన్: అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు సరైన జాగ్రత్తలు పాటించడం వల్ల అగ్నిప్రమాదాలను నివారించవచ్చని జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి రామకృష్ణ అన్నారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని వెంటనే నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం పట్టణంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, ఎంజీసీ మార్కెట్, తదితర జనసంచార ప్రాంతాల్లోని ప్రజలు, కార్మికులు, ఉద్యోగులకు అగ్నిమాపక సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో అగ్ని నిరోధకాల ద్వారా వాటిని ఏవిధంగా నియంత్రించాలనేది ప్రయోగాత్మకంగా వివరిస్తున్నట్లు తెలిపారు. చెత్త కుప్పలు, ఇతర జనసంచార ప్రాంతాల్లో అజాగ్రత్తగా బీడీలు, సిగరెట్లు ఆర్పకుండా పడేయడం, మంటలు వ్యాప్తించకుండా తీసుకునే చర్యలపై కరపత్రాల ద్వారా వివరించారు. అలానే ఇళ్లలో తరచూ గ్యాస్ సిలిండర్ లీకేజీ కారణంగా మంటలు వ్యాపిస్తుంటాయన్నారు. అటువంటి సందర్భాల్లో గ్యాస్ సిలిండర్‌ను ఆపివేయడాన్ని వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనఖీ చేయండి

ఎస్పీ వకుల్‌జిందాల్



బాపట్లటౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశించారు. సోమవారం జిల్లాలోని వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెక్‌పోస్ట్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించి, పోలీసు అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టి, ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే వస్తువులు, బహుమతులు తరలిస్తుంటే వాటిని సీజ్ చేయాలన్నారు. నగదు, అక్రమ మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేసేటప్పుడు వీడియోగ్రఫీ చేయించాలన్నారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు, ఎక్కువ నగలు తీసుకు వెళ్లవద్దని, ఒకవేళ అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లాల్సి వస్తే వాటికి సంబంధించిన ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. బాపట్ల జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న 12 చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాటి వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.

సీఎంపై దాడి అప్రజాస్వామికం

వైఎస్సార్ సీపీ డాక్టర్స్ విభాగం నేతలు



పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మేమంతా సిద్ధం బస్సు యాత్రలో విజయవాడలో దాడి అప్రజాస్వామికమని వైఎస్సార్ సీపీ డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై షేక్ చెప్పారు. కొత్తపేటలోని వారి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్ధం యాత్రలో కొంత మంది ఆగంతకులు రాయితో దాడి చేసి సీఎం వై.ఎస్.జగన్‌ను గాయపరచడం ఎంతో దుర్మార్గమైన చర్య అన్నారు. నిందితులు ఎంతటివారైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్స్ విభాగం ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కోటేశ్వరరావు మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక దాడి చేయించారని మండి పడ్డారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న ఆయనకు దేవుడు, ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు.

‘పేదల పక్షపాతి జగనన్నకు పట్టం కడదాం’

- పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ
- ఇంకొల్లులో కార్యకర్తల ఆత్మీయ సమావేశం

ఇంకొల్లు (చినగంజాం): రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించి ముందుకు సాగాలని పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పిలుపు నిచ్చారు. ఇంకొల్లులోని లక్ష్మీ ప్రియాంక కల్యాణ మండపంలో సోమవారం రాత్రి మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్న సీఎం కావాలా.. కేవలం బూటకపు మాటలతో గద్దెనెక్కి కోట్ల రూపాయిలు దోచుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రతి కార్యకర్త నడుం బిగించి కష్టించి రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్న జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పర్చూరు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల పార్లమెంట్ సభ్యుడిగా నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, జేసీఎస్ కన్వీనర్‌లు, గృహ సారథులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



పూనూరు గ్రామంలో స్థానికుల సమస్యలు వింటున్న యడం బాలాజీ



ఇంకొల్లులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి యడం బాలాజీ

ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర

పర్చూరు (చినగంజాం): గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ ముందుకు వెళ్తున్నారు. యద్దనపూడి మండలంలోని పూనూరు గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో తొలిసారిగా పల్లెనిద్రకు శ్రీకారం చుట్టారు. పూనూరులో ప్రచార కార్యక్రమానికి వెళ్లిన ఆయన ప్రచారం ముగిసిన తరువాత అక్కడే ఉండేందుకు సిద్ధమయ్యారు. పూనూరు గ్రామంలో బాగా పొద్దుపోయిన తరువాత ఆయన అక్కడే ఉండి స్థానిక ప్రజలతో మమేకమై సామాన్య వ్యక్తిలా ప్రజలతో మాట్లాడుతూ వారి కష్టాలను తెలుసుకున్నారు. సమస్యలను గురించి అడుగుతూ వాటికి పరిష్కారాలను సైతం చూపుతూ వారితో అక్కడే నిద్రకు ఉపక్రమించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, సర్పంచ్ మేకా సుధాకర్, యూత్ విభాగం అధ్యక్షుడు బొబ్బేపల్లి శ్రీకాంత్, పఠాన్ అయూబ్ ఖాన్, మేకా సుగుణరావు, తిరుమలశెట్టి రామకృష్ణ, సంపతి శివుడు, కంచర్ల గోపయ్య, తెలగతోటి పోలు, కుంచపు భూపతి, మేకా అక్కయ్య, సన్నెబోయిన వెంకటప్పయ్య, జంపాని కోటేశ్వరరావు, దొడ్డా రవి, నక్కా పోతిరెడ్డి, చిలుకూరి కృష్ణయ్య, దూళిపాల వేణు, చెరుకూరి వేణు, మారెళ్ల శ్రీధర్ ,జీ శ్రీనివాసరావు, ఏ లక్ష్మీనారాయణరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొలగానివారిపాలెం నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ – రేపల్లె రూరల్

టీడీపీ ఎన్నికల ప్రచారంలో వీఆర్‌ఏ

బల్లికురవ: ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన వద్దంటూ ఎన్నికల సంఘం ఉత్తర్వులను విస్మరించి ఓ వీఆర్‌ఏ పచ్చ కండువా వేసుకుని గ్రామంలో జరిగిన ప్రచారంలో పాల్గొన్నాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వల్లాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అందిన సమాచారం ప్రకారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆయన తనయుడు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో గ్రామ వీఆర్‌ఏగా పని చేస్తున్న షేక్ జాన్ సాహెబ్ టీడీపీ కండువా వేసుకుని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నాడు. ఈయనకు తోడు 11వ క్లస్టర్ వలంటీర్ దేవరపల్లి వీరాంజనేయులు కూడా ప్రచారంలో పాల్గొన్నాడు. ఎన్నికల నియావళిని విస్మరించి ప్రచారంలో పాల్గొన్న ఇరువురిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల, గ్రామస్థాయి నేతలు శనివారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.



వల్లాపల్లి గ్రామంలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వీఆర్‌ఏ షేక్ జాన్‌సాహెబ్

వైఎస్సార్ సీపీ గెలుపుతో పేదలకు మేలు

- చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి సతీమణి గీత, ఎమ్మెల్యే బలరాం కుమార్తె సుధారాణి
- పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ఓట్లు అభ్యర్థిస్తున్న గీత, సుధారాణి

చీరాల: గతంలోని చీరాల పట్టణానికి, 2019 నుంచి శరవేగంగా అభివృద్ధి చెందిన చీరాల పట్టణానికి మధ్య సారూప్యాన్ని పట్టణ ప్రజలు గమనించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వెంకటేష్‌ను గెలిపించాలని ఆయన సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే బలరాం కుమార్తె గోరంట్ల సుధారాణి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 20 వార్డులో చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ తరఫున ఆయన సతీమణి కరణం గీత, గోరంట్ల సుధారాణి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. పేద, బడుగు, అగ్రవర్ణ పేదలకు సీఎం జగనన్న చేసిన మేలును, నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా పనిచేసిన తీరును ఓటర్లకు వివరించారు. వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరుతూ ఓటర్లకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. కుల, మతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ మేలు చేకూరుస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్-2 శిఖాకొల్లి రామసుబ్బులు, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, క్లస్టర్-1 అధ్యక్షురాలు ఈసర్ల సుజాత, కోఆప్షన్ సభ్యురాలు కోడూరి నాగజ్యోతి, షేక్ ఫాతిమా, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.వైష్ణవి, వార్డు కౌన్సిలర్లు బాలకృష్ణ, ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి గల్లా మాధవిపై ఈఆర్వోకు ఫిర్యాదు



నెహ్రూ నగర్: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని వైఎస్సార్ సీపీ లీగల్ విభాగం నాయకుడు పిల్లుట్ల బాబూరావు ఫిర్యాదు చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల అధికారి రాజ్యలక్ష్మికి సోమవారం ఫిర్యాదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన సాయంత్రం టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి, ముత్యాలరెడ్డి నగర్‌లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారని, ఆ సమయంలో ఆ ప్రాంతమంత తీన్మార్ తప్పెట్లతో అలజడి సృష్టించారని పేర్కొన్నారు. బాణసంచా పేలుళ్లు యథేచ్ఛగా కొనసాగించారని తెలిపారు. ఇవన్నీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఎన్నికల నియమావళిని అనుసరించి మాధవిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాదరణే వైఎస్సార్ సీపీ బలం

- వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు
- పెదపులివర్రులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం
- హాజరైన బౌడ చైర్మన్ దేవినేని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి



పెదపులివర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు

భట్టిప్రోలు: ప్రజాదరణే తమ పార్టీకి బలమని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. సోమవారం భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని గుత్తావారిపాలెం, గాజుల పేట, జిలుగువారిపాలెం, గ్రామాలలో బౌడ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ముందుకే పాలన తీసుకు వచ్చి సంక్షేమ పథకాలను వారి ఇళ్లకే చేర్చుతున్న సీఎం జగన్ పాలనపై పునశ్చరణ చేసుకొని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేస్తూ ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు మళ్లీ జగన్‌ను సీఎం చేయాలని అందుకు తమకు విజయం అందించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలు నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ కన్వీనర్ కొనకాల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, ప్రస్తుత, మాజీ ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, జంపని మునిలక్ష్మి, దారావత్ కుమారిభాయ్, నిమ్మగడ్డ ప్రమీల, వైఎస్సార్ సీపీ నాయకులు నీలా రమేష్, దావూరి నాగమల్లేశ్వరరావు, గోవర్ధనగిరి పెద్దబుజ్జి, చినబుజ్జి, మండపాటి బాబురావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంపని మునిలక్ష్మి, నిమ్మగడ్డ ప్రమీల, బుస్సా రాజారత్నం, కత్తుల వెంకటేశ్వరరావు, కారుమూరు గోపి, జల్లి జోషికాంత్, నీలా వాసు, దారా చెన్నయ్య, సయ్యద్ సిరాజుద్దీన్, వాకా గోపి, తిరువీధుల బాలాజీ, వాకా అంకబాబు, మోర్ల కోటేశ్వరరావు, కృష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిరస్మరణీయుడు

లక్ష్మీపురం: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ తన చివరి శ్వాస వరకు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం రామకృష్ణ అన్నారు. స్థానిక పట్టాభిపురంలోని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అవిశ్రాంతంగా తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. డివిజన్ ఏడీఆర్‌ఎం కె.సైమాన్ మాట్లాడుతూ ఆయన కేవలం విద్యావేత్త మాత్రమే కాదు, ఆర్థిక, రాజకీయ వేత్త, సంఘ సంస్కర్త మహిళలు కార్మిక హక్కుల కోసం పోరాడే వారని అన్నారు. అనంతరం సీనియర్ డీఈఎన్ ఎం.దినేష్‌కుమార్, సీనియర్ డీసీఎం ప్రదీప్ కుమార్, డీసీఎం కె.కమలాకర్‌బాబు, సీనియర్ డీపీఓ షేక్ షాహబాజ్ హనూర్ పాల్గొన్నారు.



వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పర్చూరు (చినగంజాం): ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం పర్చూరులో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన రావి విజయభాస్కర్ (47) పర్చూరు నుంచి ద్విచక్రవాహనంపై తన గ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఓ మహిళ లిఫ్టు అడగడంతో ఆమెను ఎక్కించుకున్నాడు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో వారిరువురిని చికిత్స నిమిత్తం గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ విజయభాస్కర్ మృతి చెందాడు. గాయపడ్డ మహిళకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన విజయభాస్కర్‌కు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. విజయభాస్కర్ మరణవార్తతో అతని గ్రామమంతా శోక సముద్రంలో మునిగిపోయింది.

జగనన్నతోనే భరోసా...



పార్టీలో చేరిన వారితో మంత్రి విడదల రజిని

- ప్రజలు నమ్ముతున్నది వైఎస్సార్ సీపీనే చెప్పింది చెప్పినట్లుగా చేసే నాయకుడు జగనన్న ఒక్కడే
- గుంటూరు పశ్చిమలో జయకేతనం ఎగురవేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- టీడీపీ నుంచి 60 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

పట్నంబజారు: ‘మీ ఇంట్లో మంచి జరిగితేనే.. ఓటు వేయండమ్మ..’ లేకపోతే వద్దని చెప్పే ధైర్యం రాష్ట్ర రాజకీయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తప్ప మరెవరికి లేదని, ఆయనతోనే రాష్ట్ర భవిష్యత్ మంచిగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, పార్టీ గుంటూరు పశ్చిమ అభ్యర్థి విడదల రజిని చెప్పారు. చంద్రమౌళినగర్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ నుంచి పార్టీలోకి 60 కుటుంబాలు సోమవారం చేరాయి. హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి టీడీపీకి చెందిన 30 కుటుంబాలు, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు ఝాన్సీ ఆధ్వర్యంలో కన్నావారితోట నుంచి 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మంత్రి రజిని మాట్లాడుతూ సంక్షేమం అందాలంటే జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని తెలిపారు. చరిత్ర ఎరుగని సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్న ఖ్యాతి జగనన్నకే దక్కిందని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ఏ హామీలు అయితే ఇచ్చారో వాటిని తూచా తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ అని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కూడా ఇలానే మరో సంచలన పాలనను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. ప్రజలు నమ్ముతున్నది వైఎస్సార్ సీపీని మాత్రమేనని, మంచి చేశాం కాబట్టే ప్రజలు వెల్లువలా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో గెలిచేది వైఎస్సార్ సీపీ మాత్రమేనని, ఎవరెన్ని కుట్రలు పన్నినా జగన్ మోహన్‌రెడ్డి గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి టీడీపీలో చేరిన వారిలో మస్తాన్, రాజు, సిద్ధయ్య, గోపి, లక్ష్మి, సరస్వతి ఉన్నారు. కన్నావారి తోట నుంచి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నజీమా బేగం, షేక్ షకీల, షేక్ నాగూర్ బి, షేక్ ఆషాఫున్ , షేక్ ఉష్ణ, చిన్నమ్మాయి, లక్ష్మి, రాధా, షాహినా, నీలు, ధనలక్ష్మి ఉన్నారు.